విశాలాంధ్ర



ఏలూరు
పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 12 మే 2024 8 పేజీలు

అభివృద్ధికి పట్టంకట్టండి

- ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ
- ర్యాలీని ప్రారంభించిన ప్రభాకర్, కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: ఇండియా కూటమిని గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, కాంగ్రెస్ ఏలూరు జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు, సిపిఎం నగర కార్యదర్శి పళ్ళెం కిషోర్, సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య ఓటర్లను అభ్యర్థించారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రచారం చివరి రోజు శనివారం ఉదయం నుండి సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం గం.5లకే అల్లూరి సీతారామరాజు స్టేడియం, ఇండోర్ స్టేడియం వద్ద వాకర్స్‌ను కలుసుకుని ఓట్లను అభ్యర్థించారు. అనంతరం గం.9 నుండి ఏలూరు పార్లమెంటు అభ్యర్థి కావూరి తో కలసి నగరంలో భారీగా ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని దేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జంగారెడ్డిగూడెం లోని ఎమ్మార్సీ కాలనీ నుండి తంగెళ్ళమూడి, కుమ్మరి రేవు, కండ్రికగూడెం, అశోక్ నగర్ వంతెన, డి. మార్ట్, చేపల తోము సెంటర్, 12 పంపుల సెంటర్, కొత్తపేట,చోడి దిబ్బ , ఆదివారపు పేట, ఏఎస్ఆర్ స్టేడియం, సిఎస్ఐ స్కూల్, గన్ బజార్, రైల్వే ట్రాక్ రోడ్డు, పవర్ పేట, ఆర్ఆర్ పేట, సిపిఐ కార్యాలయం, రమా మహల్ సెంటర్, మధులత సెంటర్, పత్తే బాధ రైతు బజార్, అశోక్ నగర్, ప్రభుత్వ ఆసుపత్రి, ఫైర్ స్టేషన్, కొత్త బస్టాండ్, శాంతినగర్ ఏడవ రోడ్డు, సత్రంపాడు, గ్రీన్ సిటీ, మినీ బైపాస్, రామకృష్ణాపురం, జూట్ మిల్ సెంటర్, పంపుల చెరువు, వంగాయ గూడెం, అంబేద్కర్ సర్కిల్, అరుంధతి పేట, దక్షిణపు వీధి, కన్నయ్య పార్కు, గడియారపు స్తంభం,కుండీ సెంటర్, పెద్ద పోస్ట్ ఆఫీస్, పెరుగు చెట్టు, రామకోటి, బిర్లా భవన్ సెంటర్, మున్సి పల్ కార్యాలయం, వసంత మహల్ మీదుగా పవర్ పేట స్టేషన్, సిపిఐ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన వైసిపికి బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రానికి పదేళ్లపాటు ప్రత్యేక హోదా, విభజన హామీలు, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వంటి వాటితోపాటు అనేక ప్రధాన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా గాలికొదిలేశాయని విమర్శించారు. పదేళ్ల పాటు బిజెపి ప్రభుత్వం రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపించిందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడిలో పడా లంటే ప్రత్యేక హోదా అవసరమన్నారు. రాజ్యాంగా నికి సవాళ్లు ఏర్పడుతున్నాయని, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ▶మిగతా 2లో..

మూగబోయిన మైకులు

- ఇంటింటా అంతర్గత ప్రచారం
- పోలీసు శాఖ తనిఖీలు ముమ్మరం

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: సార్వత్రిక ఎన్నికల సమరం కీలక దశకు చేరుకుంది. ఒకవైపు 13న ఎన్నికల కోసం అధికార యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లతో సిద్ధమైంది. మరోవైపు అన్ని పార్టీలు గత 57 రోజుల నుంచి ముమ్మర ప్రచారం చేపట్టాయి. శనివారంతో ప్రచార పర్వం సమాప్తి అయ్యింది.

ఎన్నికలను అటు అధికార పార్టీ, ఇటు ప్రతిపక్ష కూటమిలు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నాయి. అధికార పార్టీ తరపున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్షం తరపున చంద్రబాబు, జనసేన తరపున పవన్ కళ్యాణ్, కాంగ్రెస్ తరపున షర్మిలా రెడ్డి, సిపిఐ తరపున జాతీయ కార్యదర్శి కె నారాయణ, కే రామకృష్ణ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గత రెండు నెలలుగా సందడి చేసిన మైకులు శనివారంతో మూగబోయాయి.

ఇతరులు నియోజకవర్గాన్ని వదిలి వెళ్లాలి

అభ్యర్థులకు సమీప బంధువులు, మిత్రులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లు నియోజకవర్గాన్ని వదిలి తమ స్వస్థలాలకు వెళ్లాలని ఇప్పటికే జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. లాడ్జిలు, హోటళ్లలో బస చేసిన వారంతా ఖాళీ చేసి వెళ్ళిపోవాలని ఆదేశాలు జారీ చేశారు.

జిల్లాకు సంబంధం లేని వ్యక్తులంతా జిల్లాను విడిచి వెళ్ళిపోవాలి. ఒకవేళ బయట కనిపించిన, ప్రచార కార్యక్రమాలు, ఇతర వాటిలో పాల్గొన్నా ఎన్నికల నిబంధన ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా అధికార ▶మిగతా 3లో..

ఓటుకు గుర్తింపు కార్డు తప్పనిసరి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు కార్డుతోపాటు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి గుర్తుగా చూపించి ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డుల్లో ఆధార్ కార్డు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ జాబ్ కార్డ్, బ్యాంకు లేదా పోస్టాఫీసులు ఫొటోతో సహా జారీచేసిన పాస్ బుక్కు, కేంద్ర కార్మిక శాఖ ద్వారా జారీచేయబడిన ఆరోగ్యభీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఆర్జిఐ ఎన్ పిఆర్ కింద జారీచేసిన స్మార్ట్ కార్డు, ఇండియన్ పాస్ పోర్టు కలిగిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పబ్లిక్ సెక్టార్ అండ్ టేకింగ్ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు వారి ఉద్యోగాలకు జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు, కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ జారీ చేసిన యూనిక్ దివ్యాంగ కార్డుల్లో ఏదో ఒకటి గుర్తింపు చూపించి ఓటుహక్కును వినియో గించుకోవాలని కోరారు.

ఎపిక్‌కు ప్రత్యామ్నాయంగా 12 కార్డులు

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నివాస్

విశాలాంధ్ర - కాకినాడ : ఈ నెల 13న జరిగే ఓటింగ్ ప్రక్రియలో ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు)కి ప్రత్యామ్నాయంగా 12 రకాల ఇతర గుర్తింపు కార్డులను చూపించి ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె నివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లాలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు-2024కు సంబంధించి భారత ఎన్నికల సంఘం ద్వారా ఓటర్లకు జారీ చేసిన ఎపిక్ కార్డుతో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎపిక్ కార్డు లేని పక్షంలో ఓటర్ల జాబితాలో పేర్లు నమోదైన ఓటర్లు 12 రకాల ఇతర గుర్తింపు కార్డులతో కూడా ఏదో ఒక కార్డు తీసుకువచ్చి ఓటు హక్కు వినియో గించు కోవచ్చని ఆయన తెలిపారు.

ఆధార్ కార్డు,ఎంఎన్ఆర్ఈజీఏ జాబ్ కార్డు, బ్యాంకులు లేదా పోస్ట్ ఆఫీసులు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్ పుస్తకం (పాస్ బుక్), కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్‌పిఆర్ కింద ఆర్‌జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, ఇండియన్ పాస్ పోర్టు, ఫోటోతో ఉన్న పింఛన్ గుర్తింపు పత్రం, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగం గుర్తింపు కార్డులు (ఐడెంటిటీ కార్డ్), ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు, సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన దివ్యాంగుల గుర్తింపు కార్డు, ఓటరు ▶మిగతా 2లో..

మహిళా పోలింగ్ స్టేషన్ ప్రారంభం

విశాలాంధ్ర - రాజానగరం : రాజానగరం నియోజకవర్గంలోని 145వ పోలింగ్ కేంద్రాన్ని మహిళా పోలింగు కేంద్రంగా తీర్చిదిద్దినట్టు కలె క్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. మండలంలోని లాలాచెరువులో రెండు మోడల్ పోలింగ్ కేంద్రాలను శనివారం జిల్లా ఎన్నికల అధికారి ప్రారంభించారు. స్థానిక జెడ్పీ హైస్కూలు ఆవరణలోని మహిళా పోలింగ్ కేంద్రంతో(145) పాటు మరో జనరల్ పోలింగ్ కేంద్రాన్ని (147) ప్రారంభించారు. ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేకంగా రెండు మోడల్ పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్న 145 పీఎస్‌ను మహిళ పిఎస్‌గా గుర్తించి, అందుకు అనుగుణంగా తీర్చిదిద్దినట్టు ▶మిగతా 2లో..

కూటమి అభ్యర్థులు సునాయాసంగా విజయం సాధిస్తారు

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : వైసిపి ఐదు సంవత్సరాల పాలనలో రైతులు, మహిళలు నిర్వాసితులు, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని కూటమి అభ్యర్థులను గెలిపిస్తే వారి సమస్యలను పరిష్కరిస్తామని పోలవరం కూటమి అభ్యర్థి చెర్రీ బాలరాజు అన్నారు. శనివారం జీలుగుమిల్లి లో ఆయన నివాసం వద్ద విలేకర్లతో మాట్లాడారు . ఎన్నికలలో గెలిపించి ఒక అవకాశం ఇస్తే పోలవరం నిర్వాసితుల సమస్యలు, రహదారులు, నీరు వంటివి పరిష్కరిస్తానని అన్నారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు.

హైకోర్టు జడ్జిలను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

విశాలాంధ్ర - భీమవరం: భీమవరంలో 14 కోర్టు భవనాల కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు భీమవరంకు విచ్చేసి హోటల్ ఆనంద ఇన్ లో బస చేసిన పశ్చిమ గోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, హైకోర్టు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణ మోహన్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ నినల జై సూర్య, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి లను శనివారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఉమ్మడి కూటమిల అభ్యర్థులను గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి మండలంలో గవరవరం గ్రామంలో ఓటర్లను అభ్యర్థించారు. 2019 వ సంవత్సరం నుంచి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అరాచక పరిపాలన కొనసాగుతుందన్నారు. సైకో పరిపాలన పోయి మంచి పరిపాలన రావాలంటే ఉమ్మడి కూటమి పార్టీలను అధికారంలోకి తీసుకు రావడానికి ప్రజలంతా ముందుకు రావాలని తమ అమూల్యమైన ఓటును గాజు గ్లాస్ కు, సైకిల్కు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. పోలవరం నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా చిర్రీ బాలరాజు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా పుట్టా మహేష్ కుమార్, గాజు గ్లాస్ గుర్తు సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్నారని తమ అమూల్యమైన ఓటును ఈ రెండు గుర్తులు పై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె గ్రామస్తులను అభ్యర్థించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అభివృద్ధి చెందాలంటే మరల రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాలు అన్ని మండలాలు అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపర్తి ఝాన్సీ రాణి, టిడిపి, జనసేన,మహిళలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయంగా 12 కార్డులు

(1వ పేజీతరువాయి)

గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు)లో స్పెల్లింగ్ తప్పులు ఉన్నా ఆ ఓటరు నిజమైన ఓటరేనని నిర్ధారించుకున్న తర్వాత ఓటు వేయడానికి అనుమతి ఇస్తారన్నారు. ఓటు వేసే పోలింగ్ కేంద్రంలో ఓటరు జాబితాలో తమ ఓటు కలిగి మరొక అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి జారీ చేసిన ఎపిక్ కార్డు ద్వారా కూడా ఓటు వేయడానికి అనుమతి ఇస్తారన్నారు.

ఓటర్ల జాబితాలో నమోదైన ఓవర్సీస్ ఓటర్లు ఒరిజినల్ పాస్ పోర్టుని గుర్తింపుగా చూపించి మాత్రమే ఓటు వేయవచ్చన్నారు. ఇతర గుర్తింపు కార్డులు అనుమతించబడవని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ తెలిపారు.

నిబంధనలను అనుసరించి అభ్యర్థుల ఖర్చులుండాలి



విశాలాంధ్ర-భీమవరం: ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి అభ్యర్థుల ఖర్చులుండాలని నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా తెలిపారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నరసాపురం పార్లమెంటు నియోజక వర్గానికి పోటీలో ఉన్న 21 మంది అభ్యర్థుల ప్రచారాలకు సంబంధించి వ్యయాల రిజిస్టర్లను నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా క్షుణంగా పరిశీలన చేసి, పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నియమ నిబంధలను అనుసరించి అభ్యర్థుల పార్టీ ప్రచారాల ఖర్చులు ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి రూపాయిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ప్రచారంలో చేసే ఖర్చులను షాడో బృందాలు, ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం సంబంధిత అభ్యర్థి ప్రచార ఖర్చులో వాటిని లెక్కించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ఖర్చును మాత్రమే చేయాలని, నిబంధనలను అతిక్రమించి ఎక్కువ ఖర్చును చేసినట్లయితే అనర్హత వేటు పడుతుందని పోటీలో ఉన్న ప్రతి అభ్యర్థి గమనించాలని నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకుల సహాయకులు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కిరాణా స్టోర్లు బీ2బీ ఈ-కామర్స్ ఆఫర్ల స్వీకరణ

విశాలాంధ్ర - రాజమండ్రి: వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ అనుగుణంగా సేవలు, సౌకర్యాలు అందించడంలో కిరాణా యజమానులు రాణిస్తున్నప్పటికీ, సంప్రదాయ వ్యాపార పద్ధతులు కొన్నిసార్లు పురోగతికి ఆటంకం కలిగిస్తాయనీ సంస్థ ప్రతినిధుల ప్రకటనలో తెలిపారు. అదృష్టవశాత్తూ బీ2బీ ఈ-కామర్స్ ప్లాట్ఫారమ్లు కిరాణా స్టోర్లలో కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, శక్తివంతమైన పరిష్కారాలను అందిస్తున్నాయన్నారు. కిరాణా స్టోర్లకు బీ2బీ ఈ-కామర్స్ అందించే ఆరు ప్రాథమిక ప్రయోజనాలు న్నాయన్నారు. షెడ్యూల్ చేయబడిన డెలివరీల కోసం ఎంపికలతో పాటు విలువైన సమయాన్ని ఆదా చేయవచ్చన్నారు. సాంప్రదాయకంగా, కిరాణా స్టోర్లు పరిమితమైన స్థానిక పంపిణీ దారులపై ఆధారపడతాయన్నారు. బీ2బీ ప్లాట్ఫారమ్లు రియల్ టైమ్ ఇన్వెంటరీ ట్రాకింగ్ టూల్స్ అమ్మకాల డేటా ఆధారంగా ఆటోమేటెడ్ ఇన్వెంటరీ రీఆర్డరింగ్ వంటి విలువైన వనరులను అందిస్తాయను వివరించారు. ఈ ప్లాట్ఫారమ్లు కిరాణా స్టోర్లను వారి ఇళ్ల సౌలభ్యం నుండి 24/7 ఆర్డర్లను ఇవ్వడానికి వీలు కల్పిస్తాయనీ, ఇంటర్నెట్ కనెక్షన్ మాత్రమే అవసరమన్నారు.

పోలింగ్‌స్టేషన్ ప్రారంభం

(1వ పేజీతరువాయి)

తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజక వర్గాల ఒక్కొక్క పోలింగ్ కేంద్రాన్ని మహిళా పోలింగు కేంద్రాలుగా ఎంపిక చేసినట్లు చెప్పారు.మోడల్ పోలింగు కేంద్రాలలో నేపథ్యంలో ఈ స్కూల్ ఆవరణలో రెండు పి ఎస్ లు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుసరించి త్రాగు నీరు, వైద్యశిబిరం, అందుబాటులో ఉంచడం ద్వారా ప్రత్యేక ఆకర్షణ కలిగించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

ఈ కేంద్రంలో మహిళా ఓటర్లు 578, పురుషులు 527 మంది ఉన్నారని, 147 పి ఎస్ లో పురుషులు 518 , స్త్రీలు 590 మంది ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఆర్వో ఎ.చైత్ర వర్షిణి, తహశీల్దార్ షేక్ అబ్దుల్ రెహమాన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పట్టం కట్టండి

(1వ పేజీతరువాయి)

లౌకికత్వం ప్రశ్నార్థకం ఏర్పడి భిన్నత్వంలో ఏకత్వానికి తూట్లు పడ్తున్నాయన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో అన్ని తరగతుల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఏలూరు నియోజకవర్గంలో బండి వెంకటేశ్వరరావును, పార్లమెంటుకు కావూరి లావణ్యను గెలిపిస్తే ఏలూరు నియోజక వర్గంలో విలీనమైన 7 గ్రామాలలో ఉన్న 100 మురికి వాడలలోని రోడ్లు, పారిశుధ్యం, త్రాగునీరు, విద్యా వైద్య సదు పాయాలకు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కావూరి లావణ్యకు హస్తం గుర్తుపై, ఎమ్మెల్యే అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు గొలివే బాల యేసు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య, గేదెల నాగేశ్వరరావు, తెర్లాపు శ్రీను, న్యాయవాది పి.పి. శాస్త్రి, ఎస్. సంజీవరావు, ఎ. అప్పలరాజు,మావూరి విజయ, గొర్లి స్వాతి, సాయన బాలు, మాంద్రు జాన్, సిపిఎం నాయకులు బి. సోమయ్య, ఎం. ఇస్మాకు, కె.రామాంజనేయులు, వివిఎన్ ప్రసాద్, ఎస్. సత్యనారాయణ, బి. జగన్నాథం, కట్టా సత్య నారాయణ, జి. కోటేశ్వరరావు, జి. ఏసుబాబు, మీసాల సత్యనారాయణ, కె. శ్రీనివాస్, ఎండి మొహిద్దీన్, జి.శారద, వి. ఠాగూర్ రాజా, బివి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు మూర్తి, సుబ్బారావు, యోహాను రాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలోని దుకాణములు, సంస్థల యాజమాన్యానికి ఆంధ్రప్రదేశ్ శాసన సభ,లోక్ సభ ఎన్నికలు ఈ నెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఈ నెల 13న (సోమవారం) దుకాణములు, సంస్థలకు సెలవు ప్రకటించినట్టు ఏలూరు ఉపకార్మిక కమిషనరు పి.శ్రీనివాస్ తెలిపారు. పని చేస్తున్న కార్మికులకు ఓటు హక్కు వినియోగించుకొనుటకు వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయవలసినదిగా ఏలూరు జిల్లా కలెక్టర్ వె ప్రసన్న వెంకటేష్ ఆదేశించినట్టు తెలిపారు. అందరూ దీనిని తప్పని సరిగా పాటించాలని ఉపకార్మిక కమిషనరు పి.శ్రీనివాస్ కోరారు.

ఓటర్లకు నోట్లు

విశాలాంధ్ర-లింగపాలెం: ఎన్నికల మహాసంగ్రామం దగ్గర పడటంతో గెలుపు కోసం పోటీపడే పార్టీల నాయకులు ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. చివరి అస్త్రంగా నోట్లతో ఓటర్లను కొనుగోలు చేస్తున్నారు. చింతలపూడి నియోజక వర్గంలో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు నాయకులు నోట్ల కట్టలతో ప్రత్యక్షమవుతున్నారు. పార్టీల నాయకులు ఓటుకు వెయ్యి రూపాయలు చొప్పున పంపిణీ చేస్తున్నారు. ఈ పంపిణీ పరిస్థితులను బట్టి పెంచేందుకు నాయకులు ఆలోచనలో ఉన్నారు. నియోజక వర్గంలో దాదాపు2లక్షల71 వేలమంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలను లెక్క లేకుండా పంపిణీ చేస్తున్నారు. డబ్బులు పంపిణీ వల్ల ఏ పార్టీకి లాభం కలుగుతుందో కాలమే సమాధానం చెప్పనుంది. డబ్బు పంపిణీ బహిరంగంగా విచ్చలవిడిగా ఆయా పార్టీల నాయకులు చేస్తున్నారు.

ర్యాండమైజేషన్ పరిశీలన

విశాలాంధ్ర-భీమవరం: ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ పర్సనల్స్ మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు ఎం.దీప, ఎల్. నిర్మల్ రాజ్ పరిశీలనలో పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.శనివారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాలులో జనరల్ అబ్జర్వర్ ఎం.దీప, జనరల్ అబ్జర్వర్ ఎల్.నిర్మల్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంయుక్తంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై నియోజకవర్గాల వారీగా ఎన్నికల విధుల్లో పాల్గొనే పి.ఓలు, ఎపిఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లు (పోలింగ్ పర్సనల్స్) మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం ముగింపు... తాయిలాల తాలింపు

విశాలాంధ్ర -పాలకోడేరు: ఈనెల 13వ తేదీన అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రచార కార్యక్రమం శనివారం సాయంత్రం ఐదు గంటలకు ముగియడంతో పోటీలో ఉన్న ప్రధాన పార్టీ అభ్యర్థులందరూ పోటా పోటీగా ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ఇక మిగిలిన ఏకైక అస్త్రం తాయిలాలు పంచడమే. ముఖ్యంగా ఉండి నియోజకవర్గంలోని పాలకోడేరు మండలంలో 66,119 మంది ఓటర్లు ఉండగా ఇప్పుడు వారందరికీడబ్బులు, మద్యం పంపిణీ చేయడానికి ప్రధాన పార్టీలన్నీ సన్నద్ధం అయ్యాయి. కొన్నిచోట్ల రెండు రోజుల నుంచే గుట్టు చప్పుడు కాకుండా పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిసింది. ముఖ్యంగా ఒక్కో ఊరిలో ఒక్కో విధంగా ఓటుకి వెయ్యి నుండి 1500 రూపాయలు ఇచ్చినట్లు వినికిడి. అదనంగా మహిళలకు చీరలు, పురుషులకు మద్యం బాటిల్స్ పంపిణీ చేసినట్టు తెలిసింది. ఇక మిగిలిన గ్రామాల్లో కూడా ఈ రెండు రోజుల్లో తాయిలాల పంపిణీ కార్యక్రమం పూర్తి చేసేలా గ్రామ నాయకులకు ప్రధాన పార్టీ నాయకులు ఆదేశాలు జారీ చేసినట్టు వినికిడి. మొన్నటి వరకు ఉదయం పూట ముమ్మరంగా ప్రచార కార్యక్ర మాలు, రాత్రిపూట ఆత్మీయ సమ్మేళనం పేరుతో విందు భోజనాలు ఏర్పాటు చేసి ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రధాన పార్టీ అభ్యర్థులందరూ తహతహలాడారు. ఇక ప్రధాన అంకం చివరకు వచ్చేసరికి తాయిలాల పంపకంలో మండల స్థాయి నుంచి గ్రామస్థాయి నాయకుల వరకు బిజీ బిజీగా ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఇప్పుడున్న వాతావరణంలో ప్రధానంగా ఫలితాలు అభ్యర్థులు పంచే తాయిలాల మీదే ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

ఎన్నికల ప్రచారం ముగిసింది

విశాలాంధ్ర-లింగపాలెం: ఎన్నికల ప్రచార సమయం ముగియటంతో మైకులు బంద్ అయ్యాయి.నెల రోజులకుపైగా ఎన్నికల ప్రచారాలతో హోరెత్తిన లింగపాలెం మండలంలోని అన్ని గ్రామాలలో బహిరంగ ప్రచారాలను ఆపివేశారు.ఇక నాయకులు ఇంటింటికి వెళ్లి ఓటర్లను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నాన్ని ముమ్మరం చేశారు. చివరి దశలో వచ్చే మార్పు వల్ల అనుకూల పరిస్థితులు ఉంటాయని నాయకులు అంచనా వేస్తున్నారు.కొద్ది గంటల్లోజరగబోయే పోలింగును పరిగణలోకి తీసుకొని ఆయా పార్టీల నాయకులు గెలుపు కోసం తమ ప్రయత్నాలు చేస్తున్నారు.ఇప్పటికే ఓటుకు వెయ్యి రూపాయలు చొప్పున ప్రధాన పార్టీలు పంపిణీ చేశారు.ఇది ఇలా ఉంటే మండల కేంద్రమైన లింగపాలెం లో ఒక పార్టీవెయ్యి రూపాయలు చొప్పున పంపిణీ చేస్తే మరో పార్టీరూ1500 చొప్పున పంపిణీ చేశారు.ఈ గ్రామంలో ప్రధాన పార్టీల నాయకులు తమ పట్టు నిలుపుకునేందుకు వ్యూహాత్మకంగా వెళు తున్నారు. గ్రామంలోమరో పార్టీ నాయకులు ధీటుగా మరోసారి డబ్బు పంపిణీకి సిద్ధమవుతున్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం పంపిణీ జరిగింది. చింతలపూడి నియోజకవర్గంలో ఒక మండలమైన లింగపాలెంలో పట్టు నిలుపుకునే ప్రయత్నంలో ఆయా పార్టీల నాయకులు కసరత్తు చేస్తున్నారు.

అవినీతి పాలనకు చమరగీతం పాడాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: రాష్ట్రంలో అవినీతి పాలనకు చమర గీతం పాడాలని దక్షిణ భారత దేశపు కాపు జేవీసీ కన్వీనర్ దాసరి రాము అన్నారు. టి నరసాపురంలో మాజీ సర్పంచ్ జోనుబోయిన సోంబాబు అధ్యక్షతన టిడిపి నాయకుల సమా వేశం శనివారం నిర్వహించారు. ఈ

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాము మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పులు తెచ్చింది అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు చెల్లించే పరిస్థితి లేదని విమర్శించారు. రాష్ట్రానికి రాజధాని లేదు, పరిశ్రమలు రాక అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఇసుక దోపిడీ యధేచ్ఛగా సాగుతోందని ధ్వజమెత్తారు. ఎన్డీయే కూటమితోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. అవినీతి రహిత పాలన కోసం పోలవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి చిర్రి బాలరాజు ఎన్నికల గుర్తు గాజు గ్లాసుపై, తెలుగు దేశం పార్టీ ఏలూరు పార్లమెంటు అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిన సత్యనారాయణ, గంధం ముత్యయ్య, దేవరపల్లి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

మూగబోయిన మైకులు (1వ పేజీతరువాయి)

యంత్రాంగం హెచ్చరిక జారీ చేసింది.

ప్రలోభాలపర్వం

ప్రచార పర్వానికి తెరపడినప్పటికీ ప్రలోభాల పర్వానికి తెరలేపే సమయం ఆసన్నమైందని చెప్పవచ్చు. మైకులు మూగబోయే పరిస్థితి ఉన్నా పోలింగ్ ముగిసే సమయం వరకు ఇంటింటా ప్రచారం మాత్రం చాప కింద నీరులా సాగుతూనే ఉంటుందన్నది నిర్వివాదాంశం. సరిగ్గా ప్రలోభాల వల విసిరేందుకు ఇదే సరియైన సమయంగా భావించే రాజకీయ పార్టీలు అభ్యర్థులు తమ చతురతను ప్రదర్శిస్తూ ముందుకేగుతారు. ఆత్మీయ కలయికలు, ఆయా సామాజిక వర్గాల జనాలతో సమ్మేళనాలు వంటివి పూర్తి చేసుకున్న అభ్యర్థులకు నేడు, రేపు కంటిమీద కునుకు ఉండదంటే ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు. ప్రతి ఓటరు ముఖ్యమే గనుక ప్రతి నిమిషం ఎక్కడ ఎలా ఉంది అన్న సమీక్షలతోనే కాలం వెళ్లబుచ్చాల్సి వస్తుంది. లోటుపాట్లను సరి చేసుకోవడంలో తల మునకలై ఉంటారు. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు, వారి తరఫున ప్రతినిధులు కాగా 11న పోలింగ్ ముగిసిన తర్వాత ఫలితాల కోసం జూన్ 4 వరకు అంతా నిరీక్షించాల్సిందే.

తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసు శాఖ

ఈనెల 13 సోమవారం ఉదయం గం.7 నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఎన్నికల ప్రచారం ముగించుకున్న ప్రధాన పార్టీలు మిగిలిన సమయాన్ని సద్వినియోగం చేసుకునే పనిలో ఉన్నాయి. ఎన్నికల సమయం ముగియడంతో పోలీసు శాఖ తనిఖీలను ముమ్మరం చేసింది. ఎన్నికల్లో మద్యంతో పాటు డబ్బులను పంచే అవకాశం ఉన్నందున ఎక్కడికి అక్కడ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీల చేస్తున్నారు. మొబైల్ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి నిఘా పెట్టారు.

ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన

అలరించిన ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్వీప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏలూరు సెయింట్ థెరిస్సా మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్నికల ప్రాముఖ్యతపై ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ముగ్గుల ద్వారా ప్రజలకు ఓటుహక్కు ప్రాముఖ్యతపై అవగాహన కలిగించే విధంగా వేసిన ముగ్గులు అందరిలో ఓటుహక్కు ప్రాధన్యత ఆలోచింప చేశాయి. ఈముగ్గుల పోటీలను ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ. రామన్, పోలీస్ పరిశీలకులు టి. శ్రీధర్, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఆయా ముగ్గుల ద్వారా ఓటు ప్రాధాన్యతను తెలియజేసే పలు అంశాలను చదివి ఈ పోటీలో పాల్గొన్న మహిళలను వారు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీస్టాండ్ వద్ద ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. కృష్ణకాంత్ పాఠక్ తాము ఓటుహక్కు వినియోగించుకున్నాని సెల్ఫీదిగారు. అనంతరం అందరిని ఆకట్టుకున్న ఆరు అడుగుల మోడల్ ఈవిఎం వద్ద ఎన్నికల సాధారణ

పరిశీలకులు డాక్టర్ కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ. రామన్, పోలీస్ పరిశీలకులు టి. శ్రీధర్, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఫొటో దిగారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా స్వీప్ కింద కార్యక్రమాల కింద నిర్వహించిన ఫొటో గ్యాలరీని వారు తిలకించారు.

దీపాలంకరణతో ఓటేద్దాం...రండి... కదలి రండి

సెయింట్ థెరిస్సా కళాశాల సమావేశ మందిరంలో ఓటేద్దాం.. రండి. కదిలి రండి... పేరిట ఏర్పాటు చేసిన దీపాలంకరణ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. మద్యలో ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు అంతా తమ ఓటు వినియోగించుకోవాలని జిల్లా యంత్రాంగం కోరుతూ ముగ్గులతో ఏర్పాటు చేసిన అతిపెద్ద ఆహ్వాన పత్రిక చూపరులను ఆకర్షించింది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అందరితో ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని నిర్భయంగా ఓటు వేస్తామని ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ. రామన్, పోలీస్ పరిశీలకులు టి. శ్రీధర్, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, స్వీప్ నోడల్ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, ఉద్యానశాఖ డిడి రామ్మోహన్, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎన్ఎస్ కృపావరం, మెప్మా పిడి ఇమ్మానియేల్, డిసిపివో సూర్యచక్రవేణి తదితరులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్‌లో సిబ్బంది రిపోర్టుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె నివాస్

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా కంట్రోల్ రూమ్‌లో పని చేసే సిబ్బంది రిపోర్టల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ జె నివాస్, ఎన్నికల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె నివాస్ మాట్లాడుతూ మే 13న జరిగే పోలింగ్ రోజున ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం, ఇతర రిపోర్టులను సక్రమంగా నమోదు చేయాలన్నారు. సెక్టార్ వారీగా నియమించిన ప్రత్యేక బృందం సేకరించిన సమాచారాన్ని కన్సాలిడేట్ చేసి అందించాలన్నారు. సంబంధిత నియోజకవర్గం రిటర్నింగ్, సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్ల ఫోన్ నెంబర్లను సంప్రదించి సమాచారం ఆలస్యం కాకుండా పోల్ పర్సెంటేజ్‌తో పాటు ఎక్కడైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు

వెబ్ కాస్టింగ్, రిపోర్టింగ్, ఈవీఎంలు, వీవీపాట్స్ రిపోర్టు సిబ్బంది బృందాలుగా ఏర్పడి సమన్వయంతో పనిచేయాలన్నారు. పోల్ డే ముందు రోజున డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బంది హాజరూ, మాక్ పోలింగ్ ప్రారంభం, ఓటర్ టర్న్ అవుట్ తదితర వివరాలను పోలింగ్ స్టేషన్ వారీగా, నియోజక వర్గం వారీగా రిపోర్ట్ చేయాలన్నారు. అదే విధంగా పోలింగ్ ముగిసిన సమాచారాన్ని అందించాలని సూచించారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలు రిసెప్షన్ సెంటర్ కు చేరే వరకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని కంట్రోల్ రూమ్ నుంచి అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె నివాస్ సూచించారు. తొలుత నియోజకవర్గం వారిగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్‌లో చేసి ఏర్పాట్లుపై జిల్లా కలెక్టర్ ఆయా నియోజకవర్గాల ఎన్నికల అధికారులుతో సమావేశం నిర్వహించారు. కౌంటర్ల ఏర్పాటు, పోలింగ్ సామాగ్రి పంపిణీ, సిబ్బందికి భోజనం, తాగు నీరు హమాలిలు, తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయాలతో పాటు ఓట్లు లెక్కింపు రిసెప్షన్ కేంద్రాలు, మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్ వద్ద ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె నివాస్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో డా డి తిప్పే నాయక్, డీపీవో కె భారతి సౌజన్య, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, సీపీవో పీ త్రినాథ్, కుడా వీసీ పీ కృష్ణమూర్తి, జిల్లా పౌర సంబంధాల శాఖ డీడీ డీ నాగార్జున, ఏపీఈపీడీసీఎల్ ఈఈ జీ ప్రసాద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

పరిశీలించిన రిటర్నింగ్ అధికారి వెంకటరావు

విశాలాంధ్ర - కాకినాడ : మే 13వ తేదీన జరగనున్న ఎన్నికలకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్టు కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె వెంకటరావు తెలిపారు. స్థానిక మెక్లారిన్ గ్రౌండ్స్ ఆవరణలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో శనివారం ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఎన్నికలకు సంబంధించి ఈవీఎం, వీవీప్యాట్‌లతోపాటు ఇతర సామాగ్రిని సంబంధిత పోలింగ్ అధికారులకు ఆదివారం మధ్యాహ్నంలోపు పంపిణీ చేసి పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. వీటిని ఆయా రూట్లలో పోలింగ్ స్టేషన్లకు తరలించేందుకు వీలుగా 46 బస్సులను సిద్ధం చేశామన్నారు. ఆదివారం మధ్యాహ్నానికి కల్లా ఆయా రూట్లలో బస్సులలో ఎన్నికల సామాగ్రి తరలించనున్నామని చెప్పారు. ఈ నేపధ్యంలో మెక్లారిన్ గ్రౌండ్స్ ఆవరణలో చేపట్టాల్సిన ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. సెక్టార్ అధికారులు, ఇతర ఎన్నికల అధికారులతో సమీక్షించారు.

ఆయన వెంట ఎస్ఈ పి సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఏఆర్వో చల్లన్నదొర, ఏఈ రమేష్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేపు సెలవు

విశాలాంధ్ర-ఏలూరు: ఎన్నికల నేపధ్యంలో ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాలు అనుసారం, ఏలూరు జిల్లాలో ఎన్నికల తేదీ అనగా ఈనెల 13న ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోని అన్ని కార్యాలయాలకు లోకల్ హాలిడే ను(స్థానిక సెలవు)ను ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో జిల్లా ఖజానా మరియు ఉప ఖజానా వారి కార్యాలయాలు, అత్యవసర సేవల విభాగాలు మినహాయించబడతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ర్యాలీ

విశాలాంధ్ర-చింతలపూడి: ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సిపిఐ చింతలపూడి మండల కమిటీ

ఆధ్వర్యంలో బోయగూడెం నుంచి బయలుదేరి కోర్ట్ సెంటర్, ఎన్ వి ఎన్ కాలనీ, ముస్లిం వీధి, గురుబట్ల గూడెం రోడ్డు, పాత చింతలపూడి ,రత్న అపార్ట్మెంట్స్, మెరక వీధి, రామకృష్ణ నగర్ , ఫైర్ స్టేషన్ సెంటర్ నుంచి సిపిఐ కార్యాలయం వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సిపిఐ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థులు, కాంగ్రెస్ అభ్యర్థులైన కావూరి లావణ్యకు, ఉన్న మట్ల ఎలిజకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం నిర్మాణం, విశాఖ ఉక్కు రక్షించుకోవాలన్నా, రైతులకు రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధర, ఎం ఎస్ పి కావాలన్నా, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు జరగాలన్న, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నా రిజర్వేషన్లు ముస్లిం రిజర్వేషన్లు కాపాడుకోవాలి అంటే ఇండియా కూటమి బలపరిచిన హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీ లో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శులు పుల్లూరు సోమశేఖర్, తొర్లపాటి బాబు, మండల కమిటీ సభ్యులు జంగా రామ చంద్రారెడ్డి, ఎస్ కే జానీ, ముల్లగిరి నాగేశ్వరావు, ఎస్కే కాలేషా, దొంతా కృష్ణ, ఎస్.కె మస్తాన్, తొర్లపాటి రాజు, కొలికి పాము నాగేశ్వరావు, కొవ్వూరి కృష్ణ, నరసింగ రామారావు, రైతు సంఘం నాయకులు కె. ప్రసాద్, టి. మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి ప్రచారంలో రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-నరసాపురం: పట్టణంలో 7వ వార్డులో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు బలపరిచిన జనసేన ఎంపీ, ఎమ్మెల్యే, అభ్యర్థులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, బొమ్మిడి నాయకర్, విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ఆయన నివాసం నుండి ఈ ప్రచారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో దోపిడీ తప్ప అభివృద్ధి లేదని కేవలం సంక్షేమ పథకాల తోనే రాష్ట్ర అభివృద్ధి అంటే రాష్ట్రంలో భారీ పరిశ్రమలు నీటిపారుదల ప్రాజెక్టులు స్థాపించడమని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి చిన్నజనసేన నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-కామవరపుకోట: క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్న దేశాన్ని కాపాడుకోవడానికి ఈ ఎన్నికలు అత్యంత కీలకమైనవని సిపిఐ కామ వరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కార్యదర్శి బుచ్చిబాబు ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.శనివారం కామవరపుకోట నార్త్ బీసీ కాలనీ, ఒకటవ వార్డు,జోగడి గూడెం కాలనీ రోడ్డు, తదితర ప్రాంతాల్లో సిపిఐ బృందం ఇండియా కూటమి అభ్యర్థులైన ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి కావూరి లావణ్య, చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఉన్నమట్ల ఎలిజాల విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ బృందం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఇండియా కూటమి అభ్యర్థులకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన

సభల్లో టీవీఎస్ రాజు మాట్లాడుతూ మతోన్మాద ఫాసిస్ట్ విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ, దేశవ్యాప్తంగా వామపక్ష లౌకిక శక్తులు ఇండియా కూటమిగా ఏర్పడి ఎన్ని కల్లో ఇండియా కూటమి అభ్యర్థుల విజయానికై భారీ ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లమోతుల అప్పన్న, పిల్లి ప్రసాద్, సోమయ్య, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నమ్మక ద్రోహులను ఓడించండి

విశాలాంధ్ర -భీమవరం: ఆంధ్రుల ఆత్మ గౌరవానికి, దగాకోరులకు మధ్య జరుగుతున్న ఎన్నికల్లో నిజాయితీ పరులకు ఓటెయ్యాలని, అభివృద్ధికి పట్టం కట్టేవారిని గెలిపించాలని, నమ్మించి ద్రోహం చేసిన వాళ్లకు చెప్పు దెబ్బ కొట్టాలని ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి వ్యవస్థాపకులు చలసాని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శనివారం భీమవరంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యానికి ఇవే ఆఖరి ఎన్నిక లని విజ్ఞతతో ఓటెయ్యాలని కోరారు. దగా పడ్డ ఆంధ్రు లారా కళ్లు తెరవండి ఉపాధిలేదు, వలసలు పెరుగుతున్నాయి, రైతాం గం ఆత్మ హత్యలు పెరుగుతున్నాయి ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హోదా ఇవ్వకపోవడం మూలంగానే రాష్ట్రాదాయం మూలన పడిందని పరిశ్రమలు రావడంలేదని చలసాని ధ్వజమెత్తారు. బిజెపి నమ్మించి మోసం చేసిందని ఆయన

విమర్శించారు. ఓటు సద్వినియోగం చేసుకోండి నిజాయితీపరులను ఎంచుకోండని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, సాధన సమితి సభ్యులు గోపిశెట్టి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు

విశాలాంధ్ర -పోడూరు: ఈ ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఆచంట అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పితాని సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొమ్ము చిక్కాలలో తన కార్యాలయంలో పితాని మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ యాక్ట్ వలన ప్రజలలో ఒక విధమైన ఆందోళన, భయం ఏర్పడ్డాయన్నారు. ఈ యాక్ట్ వలన భూమి యజమానులు తమ హక్కులు కోల్పోతారని టిడిపి జనసేన పార్టీలు ప్రభుత్వానికి సూచించినా పట్టించుకోలేదన్నారు. ఏ రాష్ట్రంలోనూ ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలు కావటం లేదన్నారు. రాష్ట్రంలో పాస్ బుక్కులు పైన సర్వే రాళ్లపైన జగన్ తన ఫోటోలు ఉండటం వల్ల రైతులు తమ హక్కులు కోల్పోతామని భయపడుతున్నారన్నారు. టైటిల్ యాక్ట్ పై కోర్టుకు వెళ్లడానికి లేకుండా ఉండేలా ఉన్న ఈ యాక్ట్ ను రద్దు చేస్తామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు ఉమ్మడి మేనిఫెస్టోలో పెట్టారన్నారు. జగన్ చేసిన తప్పులు ఇప్పుడు ప్రజలకు అర్థమవుతున్నాయన్నారు. ఎన్నికల సర్వే ఫలితాలు జగన్ కు వ్యతిరేకంగా వస్తున్నాయని తెలిసి తప్పులు చేసిన ఫైల్స్ కొన్ని ఎత్తివేసి లారీలో

బెంగళూరు తరలించారని తెలుస్తున్నదన్నారు. ఎన్నికల తరువాత జగన్ కార్యాలయం బెంగులూరు లేదా లండన్ లో ఉంటుందని తెలుస్తున్నదన్నారు. ల్యాండ్ మాఫియా, డ్రగ్స్ మాఫియా లిక్కర్ మాఫియా రేషన్ బియ్యం కుంభకోణాలన్నింటిపైన కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే విచారణ జరిపిస్తామని పితాని పేర్కొన్నారు.మాఫియా డబ్బుతోనే ఈ ఎన్నికలలో వైసీపీ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నదన్నారు. జగన్ ప్రభుత్వం పై ప్రజలకు పూర్తి వ్యతిరేకత ఏర్పడిందని ఈ ఎన్నికలలో కూటమి విజయం సాధిస్తుందని ఈ రాష్ట్రంలోనూ దేశంలోనూ కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని పితాని తెలిపారు.

పిల్లల భవిష్యత్తు కోసం మంచి నిర్ణయం తీసుకోండి

విశాలాంధ్ర - కలిదిండి: ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్ర అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు కోసం మంచి నిర్ణయం తీసుకుని ఓటు వేయాలని మాజీ మంత్రి, ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని ఇందిరా కాలని, బరింకల గరువు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రౌడీలు రాజ్యం ఏలుతున్నారని అన్నారు.గతంలో ఎక్కడో రాయలసీమ ఏరియాలలో ఉండేది అని వినేవాళ్ళం కానీ ఈ రోజు మన నియోజకవర్గంలో చూస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా, కలిదిండిలో లాల్వొడ్రెన్ పైన వంతెన కూలిపోతే ఇంత వరకు నిర్మాణం చేయలేదు, పార్టీ కోసం నిజాయితీగా కష్టపడినా వాళ్ళపై అక్రమ కేసులు, వేధింపులు తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. యువత ఆలోచించి రాష్ట్ర అభివృద్ధికి మన పిల్లల భవిష్యత్తు కోసం మంచి నిర్ణయం కైకలూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థినైన తనకు కమలం గుర్తు పైన ఏలూరు పార్ల మెంటు అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైన్‌షాపుల వద్ద క్యూ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వైన్ షాపుల వద్ద మందుబాబులు క్యూ లైన్లు కడుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆంక్షలు విధించింది. దానివల్ల నలభై ఎనిమిది గంటలపాటు మద్యం దుకాణాలు మూతబడనున్నాయి. ఈనేపథ్యంలో శనివారం సాయంత్రం ఆరు గంటల నుండి, పదమూడవ తేదీ సాయంత్రం ఆరు గంటల వరకుదుకాణాలు మూసివేస్తారని ప్రచారం ఉండడంతో మందుబాబులు రెండు రోజులకు సరిపడా మద్యం బాటిళ్లు కొనుగోలుకు క్యూ కడుతున్నారు.

రెండు రోజులు డ్రై డే గా ఎలక్షన్ కమిషన్ ప్రకటించింది. వీటితోపాటుగా జూన్ నాలుగవ తేదీ కూడా మద్యం దుకాణాలు మూసివేయాల్సిందిగా ఈసీ ఆంక్షలు విధించింది. కొయ్యలగూడెం, కన్నాపురం, బయ్యన్నగూడెం, ఎర్రంపేట గ్రామాల సమీపంలో ఉన్న మద్యం దుకాణాల వద్ద వందలాదిగా బాబుల కోలాహలం కనబడుతున్నది.

ఎన్నికల ప్రచారంలో మణి మంజరి

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి గ్రామానికి ఎన్నికల ప్రచారానికి ఎమ్ఎల్ఏ వేగుళ్ల జోగేశ్వరరావు తనయ మణి మంజరి, కోడలు హని, మరో బంధువు కోటిపల్లి శ్రావణిలకు మహిళలు, టీడీపీ, జనసేన కార్యకర్తలు, అభిమానులు నుండి అపూర్వ స్పందన లభించింది. అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు వెంట రాగా ప్రతీ ఇంటికి వెళ్ళి ఎన్డిఏ కూటమి మేనిఫెస్టో గూర్చి వివరించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, 18 నుండి 59 మధ్య వయస్సు మహిళలకు నెలకు 15వందలు ఆర్థిక సహాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతున్న తల్లికి వందనం పేరుతో అమ్మ వడి వర్తింపు, వంటి పలు సంక్షేమ పథకాలు నారా చంద్రబాబు నాయుడు నేరుగా మీ బ్యాంకు ఖాతాలులో జమ చేస్తారని వివరించారు. రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై వేసి ఎమ్ఎల్ఏగా వేగుళ్ళ జోగేశ్వరరావుని, ఎంపీగా గంటి హరీష్ మాధురిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, మండల జనసేన అధ్యక్షుడు తుట్టుపు నాగరాజు, మోటుపల్లి బాపిరాజు, కోలపల్లి సుబ్రహ్మణ్యం, వెలుగుబంటి వీరభద్రం, సుంకర బుజ్జి, కొండిశెట్టి నాగేశ్వరరావు, కొండిశెట్టి బుజ్జి, అధిక సంఖ్యలో మహిళలు, తెలుగుదేశం, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

ఎన్డీఏ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ర్యాలీ

విశాలాంధ్ర - పెదపూడి : ఎన్డీఏ రాజమండ్రి పార్లమెంటు అభ్యర్థి దగ్గుపాటి పురందరేశ్వరి, అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శని వారం పెదపూడి మండలంలో ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల ప్రచార గడువు ముగుస్తుండడంతో మండలంలోని రాజుపాలెం, పైన, చింతపల్లి, సంపర, పుట్టకొండ, కుమారప్రియం, కైకవోలు, పెదపూడి మీదుగా రామేశ్వరం వరకు ఓపెన్ టాప్ జీప్ పై ర్యాలీ నిర్వహించారు. భారీ కార్ల కాన్వాయ్‌తో సాగిన ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు చూసి ఓటు వేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రూరల్ మండలం, రేపూరుగ్రామం, కొవ్వూరు పంచాయతీ, తారకరామ నగర్‌లో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, రాబోయే ఎన్నికల్లో పింక్ బ్యాలట్ బాక్స్‌లోని 1వ నంబర్‌లో ఉన్న ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు, కాకినాడ రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

ఇరు పార్టీలు ఇంటింటా విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు మండలం పటవల గ్రామంలో ఎస్సి పేటలో ఇంటింటా ప్రచార కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు భజన సత్తిబాబు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేస్తూ ఈవిఎంలు అవగాహన కల్పిస్తూ తమ అమూల్యమైన అతి పవిత్రమైన ఓటు ముద్రలు సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపిస్తారని కోరుతూ ప్రచారాన్ని కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మేకల కృష్ణ, దడాల శ్రీనివాస్, అప్పల రాజ్ అబ్బు, మేకల రామచంద్ర రావు, గుండుపల్లి శ్రీను, దడల సూర్యనారాయణ, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

జగన్‌ను మరోసారి గెలిపించాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : పేదల ముఖ్యమంత్రి జగన్‌ను మరోసారి గెలిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురామ్ నియోజకవర్గ ప్రజలను కోరారు. జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జగనన్న గెలుపు చారిత్రక అవసరం అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు పరిచి, పేదలు ఆత్మగౌరవంతో బ్రతికేలా పాలన చేసి చరిత్ర సృష్టించిన జగనన్నను పేదలు మరొక సారి బాధ్యత తీసుకొని గెలిపించాలన్నారు. జగన్ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన చేశారన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయాల నిర్మాణం, రైతు భరోసా కేంద్రాల నిర్మాణం, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం జరిగిందన్నారు. 17 మెడికల్ కళాశాలల నిర్మాణం, పెద్ద ఎత్తున పోర్టుల నిర్మాణం, షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం జరిగిందన్నారు. సుమారు 2లక్షల డబ్బై ఐదు లక్షల కోట్లు నేరుగా సంక్షేమ పథకాల ద్వారా మేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. విద్యలో, వైద్యంలో పెద్ద ఎత్తున సంస్కరణలు తీసుకు వచ్చారన్నారు. జగ్గంపేట నుండి తోట నరసింహం ను, కాకినాడ పార్లమెంట్ నుండి చలమలశెట్టి సునీల్ గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజు, రెడ్డి భాను ప్రతాప్, నీలపల్లి అప్పారావు, కొల్లు యేసు, దత్తి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో వైఎస్ఆర్‌సీపీ తూర్పు గోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ, ప్రెసిడెంట్ వెంకటరావు గడప గడపకు వెళ్లి మొదటి ఓటు 3వ నంబర్ పైన నొక్కి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌ని, అలాగే రెండో ఓటు 2వ నంబర్ పైన నొక్కి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావుకి రెండో ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని డమ్మీ బాలెట్‌తో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా వెంకట స్వామి, వార్డు మెంబర్లు మైలవరపు రాధాకృష్ణ, యండ పల్లి లక్ష్మణ్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు కోడి గంగారావు, గంగిరాజు శ్రీనివాస్, గుండేపల్లి మణికంఠ, బెజవాడ మణి, నాగిరెడ్డి మణి, బొర్రా సూరిబాబు, పాశం ఘని పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి నానాజీని గెలిపించుకుందాం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం యండమూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి ప్రస్తుత పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి అసెంబ్లీ అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)ని అలాగే కూటమి పార్లమెంట్ అభ్యర్థి తంగేళ్ల ఉదయ్ శ్రీనివాసుని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధులను ప్రక్కదోవ పట్టించి గ్రామ సర్పంచులను ఆట బొమ్మలను చేసిందన్నారు. నిధులు లేక గ్రామ సర్పంచులు ఏమి చేయాలో తెలియని దుస్థితిలో ఉన్నారని కూటమి అధికారంలోకి రాగానే పంచాయితీ నిధులను పూర్తిస్థాయిలో పంచాయితీలకు వినియోగించి గ్రామాల అభివృద్ధిని చేపడుతుందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా కాకినాడ నియోజకవర్గంలో అభివృద్ధి అనే మాటే వినబడలేదని ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమం పేరుతో ప్రజలను మభ్య పెట్టడం తప్ప రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ఈ నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుని నియోజకవర్గాన్ని అలాగే కాకినాడ పార్లమెంట్‌ని అభివృద్ధి పరచుకోవడం మన బాధ్యత అని తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యండమూరి గ్రామ సర్పంచ్ మారెళ్ళ శివ, తెలుగుదేశం సీనియర్ నాయకులు సర్వశుద్ధి ఏడు కొండలు, జనసేన కాకినాడ జిల్లా కార్యదర్శి గంజి దుర్గాప్రసాద్, వార్డు మెంబర్ మేడిశెట్టి పాండురంగ, గీసాల శ్రీను, టేకుమూడి సాయి, పలివెల బుజ్జి జనసైనికులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా తండ్రి, తనయుడి ప్రచారం

విశాలాంధ్ర - అనపర్తి : ప్రచారానికి చివరి రోజైన శనివారం నియోజకవర్గ కేంద్రం అనపర్తిలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, తనయుడు డాక్టర్ సత్తి గౌతమ్‌రెడ్డి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కెనాల్ రోడ్, దేవిచౌక్, మార్కెట్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో ప్రతి దుకాణం వద్దకు వెళ్లి సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని తండ్రి, తనయులు విజ్ఞప్తి చేశారు.ఐదేళ్లలో సిఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ఓటర్లకు వివరించారు. వ్యాపారస్తులు ఎమ్మెల్యే సత్తి, తనయుడు గౌతమ్‌రెడ్డికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. తండ్రి, తనయుడు వెంట పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొన్నాడను అధిక మెజారిటీతో గెలిపించాలి

విశాలాంధ్ర - తాళ్లరేవు : శనివారం సాయంత్రం పటవల గ్రామం ఎస్సి పేటలో ఊబ కామేశ్వరరావు ఆధ్వర్యంలో వైయస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ రాబోయే కాలంలో మరల ముఖ్యమంత్రి వైయస్సార్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, ముమ్మిడివరం నియోజకవర్గంలో పొన్నాడ సతీష్ కుమార్ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో పొన్నాడ సతీష్ కుమార్‌ని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బ్యాలెట్ పత్రాలను ఇంటింటికి తీసుకెళ్లి వివరించారు. కోరుకొండ వీరబాబు, నేల శ్రీను, నేల లక్ష్మణరావు, మేకల రాము, ముర్రే సత్యనారాయణ, పోతురాజు, నాగరాజు, బదుగు పండు, బల్ల వరప్రసాద్, ఉబా దిలీప్, సాధన నాని, స్వామి, బత్తిన హేమంత్, ధోనం తరుణ్, మేకల మాధవరావు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

జ్యోతుల నెహ్రూతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - గండేపల్లి : సార్వత్రిక ఎన్నికలకు ప్రచారం నేటితో తెరపడడంతో గండేపల్లి మండలం గండేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో చైతన్య రథంపై ప్రతి వీధి తిరుగుతూ జ్యోతుల నెహ్రూ గెలుపు జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అని 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపైన గాజు గ్లాస్ గుర్తుపైన ఓట్లు వేసి ఎమ్మెల్యేగా నెహ్రూను ఎంపీగా ఉదయ్‌ని గెలిపించాలని ఓటర్లను కోరారు. మోహనరావు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూకు ఇవి చివరి ఎన్నికలని మీ గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవడానికి ఆయన నాలుగు ప్రధాన అంశాలు ప్రామాణికంగా తీసుకున్నారని సాగునీరు త్రాగునీరు విద్య, వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి ప్రతి ఒక్కరు గుండెల్లో చిరస్థాయిగా నిల్చిపోవడానికి ఆయన పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని మీరందరూ ఆయనకు సైకిల్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడు వెలమాటి కాశి, క్లస్టర్ ఇంచార్జ్ బొల్లారెడ్డి రామకృష్ణ, కంటిపూడి రామారావు, వెంపాటి రాజు, అల్ల సత్తిబాబు, పైలా వెంకన్న, చిటికెల కన్నబాబు, దారా కాటయ్య, వెంపాటి సతీష్, లంజపల్లి రామకృష్ణ, జీవీ రమణ, ముంగర సూర్యారావు, కంటిపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న రోడ్డు

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని రామవరం నుండి కిర్లంపూడి మండలం గోనేడ వెళ్ళే రోడ్డు చెరువులను తలపిస్తున్నది. శుక్రవారం కురిసిన కొద్ది పాటి వర్షానికే గుంతల్లో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు మండలాలను కలిపే రోడ్డును నిర్మించేందుకు గత రెండేళ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో కిర్లంపూడి మండలం రాజుపాలెం నుండి జగ్గంపేట మండలం రామవరం వరకు రోడ్డు నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. కొద్దిపాటి పనులు చేసి ఏడాదీ పాటు అలా వదిలివేయడంతో ద్విచక్ర వాహన దారులు ఆ గుంతల్లో పడి అనేకమంది ప్రమాదాల భారిన పడ్డారు. మళ్ళీ 6 నెలలు క్రితం పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలి వేయడంతో గుంతల్లో నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల నేపథ్యంలో తరుచూ అనేక వాహనాలు ఆ రోడ్డులో తిరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

ఇరు పార్టీ నాయకులపై కేసు నమోదు

విశాలాంధ్ర - నల్లజర్ల : మండల కేంద్రమైన నల్లజర్లలో మంగళవారం సాయంత్రం ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటనలో ఇరు పార్టీ నాయకులపై నల్లజర్ల పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేశారు. వైసిపికి చెందిన కారమంచి రమేష్, ప్రసాదులపై, టిడిపి నాయకులు మద్దిపాటి వెంకటరాజు, ముళ్ళపూడి బాపిరాజులపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేశారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడినట్లయితే ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి ప్రకారమే ప్రవర్తించాలంటూ ఇరు పార్టీలకు హితవు పలికారు.

దళితుల సంపూర్ణ మద్దతు కూటమికే

విశాలాంధ్ర - నల్లజర్ల : రాష్ట్రంలో 90 శాతం మంది దళితులు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆశతో ఉన్నారని అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కండెల్లి శేఖర్ తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం దళితుల 27 సంక్షేమ పథకాలు తీసివేసి, దళితులకు కావలసిన వాటాను దారి మళ్ళించి దళితులను మోసం చేసిందంటూ శేఖర్ మండిపడ్డారు. అమ్మ ఒడి చదువుకునే ప్రతి విద్యార్థికి ఇస్తానని గెలిచాక ఒక్కరికే ఇచ్చి చేతులు దులిపేసుకున్నారని సీఎం జగన్ పై ఆరోపించారు. ఒక ప్రక్క చేయూత, అమ్మఒడి ఇస్తున్నాను అంటే మరో ప్రక్క కరెంటు చార్జీలు పెంచి పేదవాడి నడ్డి విరిచిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. పూర్తి మద్యపాన నిషేధమంటూ.. గెలిచాక అధిగ ధరలు పెంచి ఎస్సీ ఎస్టీ మహిళలను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మాస్కులు మెడిసిన్ లేదంటే ప్రశ్నించిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడని ముద్ర వేసి, అక్రమ కేసులు బనాయించి చనిపోయేలా చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి తీరుతామని శేఖర్ శపథం చేశారు.

సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి. సీతానగరం మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయితీలలో గల 61 పోలింగ్ బూత్ లలో 122 సీసీ కెమెరాలను ఎన్నికల అధికారులు ఇప్పటికే ఏర్పాటు చేశారు. అంటే మొత్తం ఎన్నికల ప్రక్రియ అంతా సీసీ కెమెరాల పరిరక్షణలో జరుగుతుంది. అలాగే ఈ పోలింగ్ బూత్ ల వద్ద తాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు, షామియానా, వీల్ చైర్లు వంటి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు. అలాగే పోలింగ్ బూత్ వద్ద సౌకర్యలే గాక ఎన్నికల నిర్వహణకు వచ్చే ఉద్యోగులకు తగిన వసతి, భోజన ఏర్పాట్లు కూడా సంతృప్తి కరంగా ఉండే విధంగా నిర్వహించాలని ఆయా గ్రామ కార్యదర్శులకు సూచించారు. ఇప్పటికే ఓటర్లందరికి సంబందిత బూత్ లెవిల్ అధికారి (బిఎల్వో) లు ద్వారా ఓటర్ సిప్లను అందించడం జరిగింది. మండలంలో 29184 పురుషులు, 30048 మహిళా, 3 ట్రాన్స్‌జెండర్ మొత్తం 59215 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు.

ముగిసిన ప్రచార పర్వం

విశాలాంధ్ర - రాజానగరం, సీతానగరం : ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రచార పర్వం శనివారం సాయంత్రం 5 గంటలతో ముగిసిందని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్వో) ఎ.చైత్ర వర్షిణి అన్నారు . ఈ సందర్భంగా విశాలాంధ్రతో చరవాణిలో శనివారం ఆర్వో మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ సాయంత్రంతో ప్రచార ఘట్టం ముగిసిందని చెప్పారు. ఇక పై ఎన్నికల అనంతరం వరకు ఏ రాజకీయ పార్టీ ప్రచారాలు నిర్వహించకూడదని ఆయా పార్టీ అభ్యర్ధులకు సూచించారు. అలాగే మే 13న జరగనున్న ఎన్నికలకు సంబంధించి నేడు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నందు నిర్వహించే పోలింగ్ సామగ్రి పంపిణీ కార్యక్రమానికి ఎన్నికల అధికారులు ఉదయం 6:30 గంటలకు హాజరుకావాలని పోలింగ్ అధికారులకు సూచించారు. అక్కడే ఎన్నికల సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం వాటిని పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లాలని తెలిపారు.

ప్రశాంత కాకినాడకు పాటుపడే వారినే ఎన్నుకోండి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రశాంతతకు మారుపేరుగా నిలిచిన కాకినాడలో గడిచిన ఐదేళ్ల కాలంలో భూకబ్జాలు, అక్రమాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు బాగా పెరిగిపోయాయని తిరిగి కాకినాడ ప్రశాంతంగా ఉండాలంటే జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేయాలని జనసేన పార్టీ కాకినాడ సిటీ అధికార ప్రతినిధి పిల్లారిశెట్టి రాజేశ్వరి కోరారు. గడచిన ఐదేళ్ల కాలంలో తనతో పాటు కాకినాడ నగరంలో చాలా మంది ఎన్నో ఇబ్బందులు పడ్డారని దానికి అడ్డుకట్ట వేయాలని ఆమె కాకినాడ ఓటర్లకు, ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం రాజేశ్వరి కాకినాడలో విలేకరుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాకినాడ నగరంలో ల్యాండ్ మాఫియా రాజ్యమేలుతుందని కుటుంబాల్లో ఉన్న చిన్న చిన్న ఆస్తి తగాదాలను తెలుసుకొని ఆ కుటుంబాలలో వివాదాలను సృష్టిస్తూ వారి ఆస్తులను దోచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇటువంటి భూకబ్జాలు, అక్రమాలకు ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ అనే చట్టాన్ని తీసుకొచ్చిందని ఇది వారికి ఒక వరంగా మారుతుందన్నారు. ఈ చట్టాను ఆయుధంగా ఉపయోగించుకుని అక్రమాలను సక్రమాలు చేసేందుకు ఇది ఎంతగానో వారికి సాయపడుతుందన్నారు. అందువల్ల కాకినాడ సిటీలో సైకిల్ పైన, రూరల్, పార్లమెంట్ స్థానాల్లో గ్లాస్ గుర్తుపైన ఓటు వేసి ఆయా అభ్యర్ధులను గెలిపించాలని రాజేశ్వరి కోరారు.

గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవం

విశాలాంధ్ర - యానం : యానం కనకాల పేట గ్రామంలో కొలువైనగ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా అనగా 12 ఆదివారం తెల్లవారుజామున గం. 5.00 ని.లకు పంచామృత అభిషేకం, సహస్ర కుంకుమార్చన, గం.8.30ని.లకు శ్రీ కనకాల వీర వెంకట సూర్యనారాయణ (నవోదయ వీరబాబు) పద్మ రేవతి కుమారి దంపతుల కుమారుడు శ్రీ కనకాల హేమ సునంద్, శ్రావ్య దంపతులచే చండీహోమం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం గం.12.00.ని.ల నుండి భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేస్తారన్నారు. కావున యావన్మంది భక్తులు సకుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పోలేరమ్మ తల్లి కరుణాకటాక్షములు పొందవలసిందిగా కోరారు.

ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ అబ్జర్వర్ రాజేష్ గోపాల్ ఎన్నికల అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సెక్టార్ అధికారులు, పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్ ల వద్ద, గ్రామాల్లోనూ ఎటువంటి ఘర్షణలు, వివాదాలు లేకుండా ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే ఎవరి సెక్టార్ పరిధిలో వారు ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సెక్టార్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. శ్రీనివాసరావు, ట్రైనీ ఎస్పీ నవజ్యోత్ మిశ్రా, తహసీల్దార్ బాషా, జగ్గంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, సెక్టార్ అధికారులు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

నగరం ఎస్ఐ పివిఎస్ఎస్ఎన్ సురేష్

విశాలాంధ్ర - మామిడికుదురు : ఈ నెల 13న జరుగుతోన్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని నగరం ఎస్ఐ పివిఎస్ఎస్ఎన్ సురేష్ తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు వివాదాలు, గొడవలకు దూరంగా ఉండాలని సజావుగా జరిగేందుకు మండల ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున యువత అనవసరంగా పోలీస్ కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పివిఎస్ఎస్ఎన్ సురేష్ హెచ్చరించారు.

తెలుగు దేశాన్ని గెలిపించండి

విశాలాంధ్ర - కాజులూరు : రామచంద్రపురం నియోజకవర్గం అంటే ఎంతో ప్రేమ కలిగిన సినీ నటుడు పృథ్వీరాజ్ (30 ఇయర్స్ ఇండస్ట్రీ) టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వాసంశెట్టి శుభాష్ జనసేన నాయకుడు పోలిశెట్టి చంద్రశేఖర్‌తో కలిసి శనివారం రామచంద్రపురం నియోజకవర్గంలో పలు గ్రామాలలో ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పిల్లి సుభాష్ చంద్రబోస్ తనయుడు పిల్లి సూర్య ప్రకాష్ తండ్రి చాటు బిడ్డని తన ఏమీ అభివృద్ధి చేయాలన్న నాన్న పర్మిషన్ ఉండాలి నాన్నని అడగాలి అంటుంటాడు తప్పు నిజంగా అభివృద్ధి చేసే లక్షణం అతనిలో కనపడట్లేదు రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే మన తెలుగుదేశం అభ్యర్థి అయినటువంటి అసెంబ్లీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్‌ని అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధురిని బ్యాలెట్ బాక్స్ నెంబర్ 4, సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించుకోవాలని రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలను కోరారు.

ప్రచారం సమాప్తం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: సార్వత్రిక ఎన్నికలలో చివరి ఘట్టం పోలింగ్ కు గంటల సమయం మాత్రమే ఉండడంతో శనివారం ఇరు పార్టీలు ప్రచారం హోరెత్తించాయి. జెఎస్పి, టిడిపి, బిజెపి ఉమ్మడి పార్టీల నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ ను నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు తన స్వగ్రామం వేలివెన్నులో వాడవాడలా కాలినడకన ప్రయాణించి ప్రచారం నిర్వహించారు. మండలంలోని చివటం, సూర్యారావుపాలెం, కే సావరం, పసలపూడి గ్రామాలలో డీజే లతో బైక్ ర్యాలీలు, ఊరేగింపులతో గ్రామ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇరు పార్టీలకు చెందిన అధినాయకుల వెంట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్యామశాస్త్రి, త్యాగరాజులకు స్వర నీరాజనాలు

విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ : సంగీత త్రయంలో వారైనా త్యాగరాజు, శ్యామశాస్త్రి ల జయంతిని పురస్కరించుకొని సంగీత విద్వాంసులు త్యాగరాజు, శ్యామశాస్త్రిల కృతులతో స్వర నీరాజనాలర్పించారు. శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి శనివారం సాయంత్రం సత్యనారాయణ పురంలోని సమితి కార్యాలయంలో త్యాగరాజు శ్యామశాస్త్రిల చిత్రపటాలకు పూజాదికములను నిర్వహించి వాద్య, సంగీత నాదార్చనను నిర్వహించారు. శ్యామశాస్త్రి(వెంకట సుబ్రహ్మణ్యం) 1762, త్యాగరాజస్వామి 1767 లలో తమిళనాడులోని తిరువారూర్ లో ఈ ఇద్దరు తెలుగువారు జన్మించారు. శ్యామకృష్ణ ముద్రతో శ్యామశాస్త్రి దాదాపు 300 పైబడి కృతులు, త్యాగరాజనుత ముద్రతో త్యాగరాజస్వామి 800 పైబడి కృతులు స్వీయానుభవ భావనలతో గాంధర్వగాన మధురమూర్ఛులుగా అలౌకికానుభూతిని పొందుతూ సంస్కృతాంధ్ర భాషలలో రచించి భగవత్సాక్షాత్కారాన్ని పొంది వాటిని మనకు అందించారు. విద్వాంసులు ఆ రచనలతో తమ తమ ప్రజ్ఞ, ప్రతిభలను చూపించుకుంటూ అఖండ కీర్తి, కనకములతో జీవనం సాగించటం జరుగుతుంది. నగర, నగరేతర పేరు గడించిన, గడిస్తున్న ప్రముఖ, వర్ధమాన సంగీత విద్వాంసులు శ్యామశాస్త్రి కృతులు కనక శైల విహారిణి, సరోజ దళ నేత్రి, శంకరి శంకురు, హిమాద్రి సుతే పాహిమాం, పాలించు కామాక్షి, త్యాగరాజ కృతులు సంగీత జ్ఞానము, నాద లోలుడై, ఎంత వేడుకొందు, జ్ఞాన మొసగరాద, ఇంత సౌఖ్యమని నే వంటి ఇత్యాది కీర్తనలను భక్తి పారవశ్యంతో పాడుతూ, వీణా వాయిద్యంతో వాయిస్తూ స్వరరాగ సుధా రసాన్ని పంచారు. కార్యక్రమాన్ని సమితి కార్యదర్శి సివి.రావు, చిట్టా రామలక్ష్మిలు నిర్వహించారు.

వైసీపీ అభ్యర్థి ఆసిఫ్‌ను గెలిపించండి

పశ్చిమ ప్రజలకు జనసేన నాయకుడు షేక్ గయాజుద్దీన్ పిలుపు

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్): పేదవాడికి ధనవంతుడికి మధ్య జరుగుతున్న ఎన్నికల పోరాటంలో పేదవాడైన వైసిపి అభ్యర్థి షేక్ ఆసిఫ్ ని గెలిపించాలని పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు ఐజా గ్రూప్ చైర్మన్, జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ పిలుపు నిచ్చారు. శనివారం భవానిపురంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అభ్యర్థి ఆసిఫ్ కనీసం 20000 మెజార్టీతో గెలుస్తారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.కేంద్రం నుంచి దిగుమతి అయిన బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి ఇక్కడి స్థానికులకు అవసరం లేదని, స్థానికుడైన వైసీపీ అభ్యర్థి ఆసిఫ్ తోనే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. పొత్తులో భాగంగా కూటమి తరుపున పశ్చిమ సీటును బిజెపికి కేటాయించారని, అయితే బిజెపి నాయకత్వం జనసేన నాయకులను, కార్యకర్తలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని, గాలికి వదిలేసారని ఘాటుగా విమర్శించారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కువగా మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు కాపులు ఉన్నారని, వీరందరూ రానున్న ఎన్నికల్లో ఆసిఫ్ కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఐజా విజ్ఞప్తి చేశారు. ఎక్కడి నుంచో దిగుమతి అయిన సుజనా చౌదరి అవసరం ఇక్కడ ప్రజలకు లేదని అన్నారు. అనేక సమస్యలు ఉన్న పశ్చిమ నియోజక వర్గమును స్థానికులే సరైన రీతిలో అభివృద్ధి చేయగలరని అన్నారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ని గెలిపించడం ఎంత అవసరమో, విజయవాడ పశ్చిమ లో ఆసిఫ్ ను గెలిపించడం కూడా అంతే అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో పోతిన మహేష్ జనసేనపార్టీ వ్యవహారాలపై కొన్ని నిజాలు మాట్లాడారనీ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి ఆసిఫ్ గెలుపుతోనే సామాన్యుడికి న్యాయం జరుగుతుందని ఐజా స్పష్టం చేశారు.

రాజదాని నిర్మాణం కూటమి ప్రభుత్వానికే సాధ్యం

విశాలాంధ్ర - బంటుమిల్లి : ఆంధ్ర రాష్ట్ర రాజదాని నిర్మాణం టిడిపి ,జనసేన కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ప్రముఖ పారిశ్రామిక వేత్త పసుపులేటి లక్ష్మణస్వామి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని సముద్ర తీరగ్రామాలలో బిజెపి, జనసేన బలపరచిన టిడిపి పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్, బందరు పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలసౌరి ల ఎన్నికల గుర్తులైన సైకిల్, గాజు గ్లాసు గుర్తులపై తమ పవిత్రమైన ఓటుముద్రను వేసి అఖండ మెజారిటీతో గెలిపించి ఆంధ్రరాష్ట్ర రాజదాని నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని మల్లేశ్వరం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త పసుపులేటి లక్ష్మణస్వామి ఓటర్లను అభ్యర్థించారు. లక్ష్మణస్వామి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఎక్కడా కనివినీఎరుగని అంశం ఆంధ్రరాష్ట్రానికి రాజదాని లేకపోవడం అన్నారు. ఆంధ్రరాష్ట్రానికి రాజదాని రావాలన్న, రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి చెందాలన్న కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, ప్రతిఒక్కరు ఆలోచించి ఓటువేయాలని క్షిప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ పుప్పాల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రచారం

విశాలాంధ్ర - నల్లజర్ల : మండలం ఇన్ని రోజులు ఎలక్షన్ పేరు చెప్పి అన్ని పార్టీల వారు కలిసి గుండెలు పగిలేలా ఊర్లు ఊర్లు దద్దరిల్లే లాగా ప్రచారాలు నిర్వహించారు పెద్ద పెద్ద డీజే ల తోటి , భారీ సౌండ్ ల తోటి వాడవాడలా, గ్రామాలన్నీ కలియతిరిగి ప్రచారం నిర్వహించారు హార్ట్ ఎటాక్ ఉన్నవారు, అనారోగ్యాలతో మంచాన పడినవారు, ఈ డీజేల సౌండ్లకు ఎక్కడ గుండె ఆగిపోద్ది అన్నంత భయంతో ఇన్ని రోజులు ప్రాణాలు చేత పట్టుకొని కాలం గడిపారు ఈ ప్రచారాలు పేరు చెప్పి పూటుగా తాగేవారు తాగుతూనే ఉన్నారు కొందరు అందులో నుంచి ఇంకా బయటకు రాలేదు మరికొందరు ప్రాణాలు పోగొట్టుకున్నారు ఈరోజుతో ఈ ప్రచారాలు ముగియడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఎప్పుడు అవుతాయా ఈ ప్రచారాలు అని ఎదురుచూసిన వారు చాలామంది ఉన్నారు. ప్రజలు ఎన్ని రోజులు తమ గుండెలు గుప్పెట్లో పట్టుకుని జీవించామని ఈ ప్రచారాలు ఎప్పుడు ముగుస్తాయా అని ప్రజలంతా ఎదురు చూశారు, ఆరోజు రానే వచ్చింది. ప్రజానీకం అంతా కూడా ఆనంద వ్యక్తపరిచారు. ఈ ప్రచారాలు ఇంతటితో ముగియడంతో చల్లని వాతావరణం నెలకొంది. గ్రామాల్లో అలజడులు ఆగాయి, ప్రజలు కొద్దిగా సేద తీరుతున్నారు అని ప్రజా సంఘాలు మీడియా ఎదుట తెలియజేశారు.

రైతులకు రుణమాఫీ రెండు లక్షలు

విశాలాంధ్ర - కొవ్వూరు : పట్టణంలోని 20వ వార్డు పరిధిలోని అచ్చాయమ్మ కాలనీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగెల అరుణ కుమారి ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రైతులకు ఋణమాఫీ 2 లక్షలు, ప్రతి రైతు కి గిట్టుబాటు ధర కల్పించుట ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం ద్వారా రోజు కూలీ 400 రూపాయలు చేస్తారు. ప్రతి ఇంటి నిర్మాణం కి 5లక్షలు ఇస్తాము, ఎల్‌కెజి నుండి పీజీ వరకు ఉచితంగా చదువు చెప్పిస్తాం, కుటుంబంలో అర్హత ఉన్న ఇద్దరకు 4 వేలు వృద్ధాప్య పింఛన్ ఇస్తాము, వికలాంగుల పింఛను 6 వేలు ఇస్తాము అని ఎన్నికలు ప్రచారం చేశారు. హ్యూమన్ రైట్ చైర్మన్ పొట్నాల శ్రీనివాస్, జిల్లా సెక్రెటరీ కొంబత్తుల రమణ మూర్తి, కొవ్వూరు టౌన్ ప్రెసిడెంట్ గంధం బాబ్జీ, చాగల్లు ప్రెసిడెంట్ బోనిగే రాంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి ప్రభాకచౌదరి, కొవ్వూరు నుండి సిఐ టి యు నాయకురాలు ఇందిరా ప్రియదర్శిని, పి సి సి డెలిగేట్ గెద్దం సాయిబాబా, ఎస్ సి సెల్ నాయకులు గుమ్మాపు జాన్, అంది వెంకట నాగభూషణం, బిసి సెల్ నాయకులు మీసాల సత్యనారాయణ, జిల్లా సెక్రటరీ కొయ్య వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే వారికే ఓటు వేసి గెలిపించండి

టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ నియోజవర్గన్ని అభివృద్ధి చేసే వారికే ఓటు వేసి గెలిపించాలని టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీ కాంత్ కలిసి వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడలో 20 ఏళ్లుగా జరుగుతుందో ప్రతి ఒక్కరికి తెలుసు, చరిత్ర కలిగిన గుడివాడ పరిస్థితులు చూస్తుంటే చాలా బాధగా ఉందన్నారు. నిన్న వచ్చిన గంటసేపు వర్షానికే ప్రజలు పడుతున్న అగచాట్లు, దారుణంగా ఉన్నాయన్నారు. త్రాగునీటి కష్టాలు చూస్తుంటే ఎంతో బాధగా ఉందన్నారు త్రాగునీరు సక్రమంగా రాక నియోజకవర్గం అంతా అలమటిస్తున్నారు. ఏడాదిలో రెండు రోజులు అధికారులతో రివ్యూ చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవి, కానీ కొడాలి నాని రాజకీయాలకు గుడివాడలో 20ఏళ్ల పాటు ఒక తరం మొత్తం నష్టపోయిందన్నారు. సమస్యలు లేని వార్డు గాని, గ్రామం గాని లేదన్నారు. ఏడాదిన్నరలో గుడివాడ నియోజవర్గంలో 60వేల కుటుంబాలను కలుసుకోవడం జరిగిందన్నారు. ప్రజల బాధలు చూస్తే గుండె తరుక్కు పోతుందన్నారు. ప్రజల అవసరాలు తెలియని వ్యక్తి, మనకు అవసరమా అన్నారు. ఎన్నికలప్పుడు 5ఏళ్లకు ఒకసారి వచ్చి సానుభూతి కోసం, కన్న బిడ్డలపై ఒట్లు వేసే నీచస్థితికి దిగజారిపోయాడన్నారు. గుడివాడలో ఉన్న కొద్దిపాటి అభివృద్ధి కూడ ఎంపి వల్లభనేని బాలశౌరి కృషి ఫలితమేన్నారు.అధికారంలో లేకపోయినా నేను చేసిన కార్యక్రమాల్లో పదో వంతు కూడా చేయలేకపోయాడు. ఈసారి మార్పు రాకుంటే, ఇక గుడివాడ సంగతి అంతే, గుడివాడను బాగు చేసుకోవడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. గుడివాడ నియోజకవర్గంలోని అన్ని వర్గాల వారికి కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తామన్నారు. కాలువల్లో పూడికలు తీయించి, రైతులందరికీ సాగునీరు అందిస్తాం. ముస్లిం షాదిఖాన పూర్తి చేయిస్తాం. ప్రజలు మాటలు కాదు అభివృద్ధి కోరుకుంటున్నారు, నాని వల్ల ఏం కాదని ప్రజలు అభిప్రాయానికి వచ్చారు. మీ ఓటుతో జగన్, కొడాలి నాని లాంటి వారికి బుద్ధి చెప్పాలన్నారు. మీ అమ్ముల్యమైన ఓటును సైకిల్, గ్లాసు గుర్తులపై వేసి గెలిపించాలని కోరారు. పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి, జన సేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

యువకుడి మృతి

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్ళపూడి మండల అన్నదేవరపేట రెవిన్యూ పరిధి లో పామ ఆయిల్ తోట లో విద్యుత్ షాక్ కారణంగా వసంతాడ రాంబాబు (32) అనే కూలీ ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. వసంతాడ నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాళ్ళపూడి పోలీసులు కేసు నమోదు చేశారు. తన భర్త తను ముళ్ళపూడి రత్తజి అనే రైతు కు చెందిన పామ్ ఆయిల్ తోటలో పని చేస్తున్నామని, పామ్ ఆయిల్ గెలలు ను ఐరన్ పైప్ తో కొస్తుండగా, ఎలక్ట్రికల్ వైర్లను తాకి షాక్ తగిలిందని, గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లే టప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధయించారు. స్టేషన్ ఇంచార్జి కె.ముదాయి కేసు నమోదు చేసినట్లు తాళ్ళపూడి ఎస్సై శ్యామ్ తెలిపారు.

శ్రీకృష్ణయాదవ సంఘంచే మజ్జిగ పంపిణి

విశాలాంధ్ర-గుడివాడ : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు. శనివారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో మోటూపల్లి శ్రీరామప్రసాద్ కార్యాలయం వద్ద శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్వర్యంలో ఉప్పల వెంకటేశ్వరరావు3 వ వర్ధంతి సందర్భంగా అయన కుమారుడు ఉప్పల ప్రద్యుత్‌బాబు సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిపురనేని కోటేశ్వరరావు, సూరం చలపతిరావు, చెరుకూరి రాంబాబు, ఎం.రామ్మోహన్‌రావు, చిలంకుర్తి తిరుమలరావు, ఓరుగంటి సూరిబాబు, కసుకుర్తి మల్లికార్జునరావు, శరత్‌రెడ్డి ,జాజుల తాతారావు, కంతేటి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

44వ వారం కొనసాగిన అన్నసంతర్పణ

విశాలాంధ్ర- అవనిగడ్డ : జనసైనికుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం 44వ వారం కొనసాగింది. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం అవనిగడ్డ, కోడూరు రోడ్డులో గల పెట్రోల్ బంక్ వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 44 వ శనివారం కొరెంట్ల వీరయ్య మనవడు చింటు ఆర్థిక సహకారంతో అన్నదానం చేశారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో 250 మందికి పైగా నిరుపేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సిలు బొప్పన బాబు, మద్దెల అజయ్ కుమార్, కొప్పనాతి సాయి బాబు, గుడివాక రామాంజనేయులు, మాదివాడ కుటుంబరావులతో పాటు పలువురు జనసైనికులు పాల్గొని వారి సేవలందించారు.

14 కోర్టు భవనాల నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - భీమవరం : భీమవరం పాత సివిల్ కోర్టు ప్రాంగణంలో నూతనంగా రూ.80.60 కోట్ల వ్యయంతో 14 కోర్టుల భవన సముదాయ నిర్మాణానికి పశ్చిమ గోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ ఏ.వి శేష సాయి వారి దంపతులతో కలిసి శనివారం శంఖుస్థాపన కార్యక్రమా న్ని నిర్వహించారు. తొలుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జిలు జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ ఏ.వి శేష సాయి, జస్టిస్ నినల జై సూర్య, జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి లకు పశ్చిమగోదావరి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి పురుషోత్తం కుమార్ చింతలపూడి, భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోగల్ల వెంకట రమణారావు, కార్యదర్శి పాకాల రమేష్ బాబు, బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు న్యాయవాదులు సాధరంగా ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిలు జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ ఏ.వి శేష సాయి, గౌరవ జస్టిస్ నినల జై సూర్య, జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి, పశ్చిమగోదావరి జిల్లా గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి పురుషోత్తం కుమార్ చింతలపూడి, భీమవరం మూడవ అదనపు కోర్టు ఇన్చార్జి జడ్జి డి.సత్యవతి, గౌరవ సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి, భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోగల్ల వెంకట రమణారావు, కార్యదర్శి పాకా రమేష్ బాబు, బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గౌరవ జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి సన్మాన కార్యక్రమం భీమవరం రెండవ పట్టణంలోని ఆనంద పంక్షన్ హాల్ నందు నిర్వహించి ఘనంగా సన్మానించడం జరిగింది.

పిఠాపురంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సందడి

విశాలాంధ్ర - గొల్లప్రోలు/పిఠాపురం : పిఠాపురం పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయ నందలి కుక్కుటేశ్వర స్వామిని గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ, తన తల్లి సురేఖ, మేనమామ అల్లూ అరవింద్‌తో కలిసి శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను చూసేందుకు ఆయన అభిమానులు, జన సైనికులు వీర మహిళలు భారీగా తరలివచ్చారు. అనంతరం ప్రజలకు అభివాదం చేస్తూ రోడ్డు మార్గం గుండా చేబ్రోలులోని తన పినతండ్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గృహానికి చేరుకున్నారు. బాబాయ్ పవన్‌ను గెలిపించాలని కోరారు.

ప్రచారానికి తెర...

విశాలాంధ్ర - కాజులూరు : రామచంద్రపురం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రం 6 గంటలకు తెరపడింది ఓటుకు నోటు పంపిణీ విచ్చలవిడిగా జరుగుతుంది. ఒక ఓటుకు 1500 రూపాయలు ధర నిర్ణయించి దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు వెయ్యి రూపాయలు అదనంగా రాజకీయ పార్టీలు అందజేస్తున్నాయి. తెలంగాణలో ఉన్న వేలాదిమంది ఓటర్లకు ఇప్పటికే ఆయా పార్టీలు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.

రామచంద్రపురం నియోజకవర్గంలో రెండు లక్షల మూడువేల 207 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరికి కోట్లాది రూపాయలు కార్యకర్తల ద్వారా ఓటర్లకు పంపిణీ జరుగుతుంది. గ్రామ గ్రామాన మద్యం ఏరులై పారుతుంది. మద్యం అందని చోట అదనంగా లక్ష రూపాయలు అందజేస్తున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పోలీస్ శాఖ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులు చర్యలు ఏమి లేవు.

ఇండియా కూటమి భారీ రోడ్ షో

విశాలాంధ్ర - భీమవరం : సిపిఐ, సిపిఎం, ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి కె.బి.ఆర్.నాయుడు, భీమవరం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతారాంలను గెలిపించాలని శనివారం ఇండియా కూటమి అధ్వర్యంలో భీమవరం పట్టణం, రూరల్ మండలం గ్రామాల్లో శనివారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, లౌకికవాదానికి సవాళ్లు ఏర్పడుతున్న తరుణంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో ఎన్డీఏను ఓడిచి ఇండియా కూటమిని గెలిపించాలని లేనిపక్షంలో దేశం ప్రమాదంలో పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ పార్లమెంటుకు పోటీ చేస్తున్న కె.బి.ఆర్.నాయుడు గతంలో కాంగ్రెస్ తరపున జిల్లాకు ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. భీమవరం అసెంబ్లీ అబ్యర్థి అంకెం సీతారాం సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తని హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో చంద్రబాబు, జగన్ ఇద్దరూ తోడు దొంగలని ఇప్పుడు వీరితో పవన్ కలిశాడని, వీళ్లను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో బిజెపి పెట్టిన అడ్డగోలు బిల్లులపై చంద్రబాబు, జగన్ ఏనాడు నిలదీయలేదని కోనాల విమర్శించారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి శూన్యమని గత పదేళ్లుగా ఏం జరిగిందని కోనాల నిలదీశారు. మోడి, బాబు, జగన్‌లను ఓడించాలని, పార్లమెంటుకు, అసెంబ్లీకి ఇండియా కూటమి అబ్యర్థులను గెలిపించాలని, ప్రలోభాలకు లోనుకావద్దని కోనాల కోరారు. తొలుత కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరిన రోడ్ షో పట్టణంలోని నాచువారి సెంటర్, గునుపూడి, తాడేరు వంతెన, టిడ్కో సముదాయం, భీమవరం రూరల్ తాడేరు, బేతపూడి, కరుకువాడ, తుందుర్రు, పెదగరువు, వెంప, శ్రీరాంపురం, సంతోషపురం, దిరుసుమర్రు, యనమదుర్రు గ్రామాల మీదుగా సాగింది.

కార్యక్రమంలో కాంగ్రెస్ అబ్యర్థులు కె.బి.ఆర్.నాయుడు, అంకెం సీతారామ్, ఎఐసిసి పరిశీలకుడు మూల్ చంద్ మీనా, సిపిఐ రూరల్ కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్, సిపిఎం నాయకులు వైకుంఠం, వాసుదేవరావు, నాగరాజు, కాంగ్రెస్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మూగబోయిన మైకులు

విశాలాంధ్ర - అమలాపురం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల రోజులుగా హోరెత్తించిన మైకులు ఒక్కసారిగా మూగబోయాయి. ఎన్నికల ప్రచారానికి తెర పడింది. మే 11 శనివారం సాయంత్రం 5 గంటలతో ప్రచార పర్వానికి తెరపడింది. ఐదు గంటలకు ప్రచారపర్వం ముగిసిపోవటంతో రాష్ట్రమంతా ఒక్కసారిగా ప్రశాంతంగా మారిపోయింది. హైదరాబాద్, తెలంగాణలో స్థిరపడిన ఏపీ ఓటర్లు ఓట్ల పండుగ కోసం ఏపీలోని తమ ఊర్లకు లక్షలాదిగా వస్తున్నారు.

ఎన్నికల సందర్భంగా అధికారులు పలు ఆంక్షలు కట్టుదిట్టం చేశారు. ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఐదుగురు మించి ఎక్కడైనా గుమిగూడితే చర్యలు తీసుకుంటారు. ఎన్నికలు ముగిసే వరకు రెండు రోజుల పాటు (మే 11 సాయంత్రం 5 గంటల నుంచి మే 13 సాయంత్రం 6 గంటల వరకు) వైన్ షాపులు, బార్లు మూసి ఉంచుతారు. లిక్కర్ అమ్మకాలు నిషిద్ధం. పోలింగ్ ముంగిట ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు జరుగుతుంటాయి కాబట్టి పోలీసులు డేగ కన్ను వేస్తారు. ఎన్నికల ఊరేగింపులు, ర్యాలీలు, సినిమాలు, టీవీల ద్వారా ప్రచారం నిర్వహించడం నిషిద్ధం. మొబైల్స్ ద్వారా ఎన్నికల సందేశాలను పంపించడం, ఒపీనియన్ సర్వేలు వెల్లడించడం నిషిద్ధం. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే రెండేళ్ల జైలు శిక్ష లేదా భారీ జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉంటుంది. నిబంధనలతో అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మూడో దశ ర్యాండిమైజేషన్ ప్రక్రియ

విశాలాంధ్ర - కాకినాడ : సాధారణ ఎన్నికలు -2024 నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల మూడో దశ ర్యాండిమైజేషన్ ప్రక్రియను శనివారం కలెక్టరేట్ ఎన్ఐసీ సెంటర్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ జిల్లా పరిశీలకులు ఎస్.గణేశ్, రాజేశ్ జోగ్‌పాల్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా కాకినాడ పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మూడో దశ ర్యాండిమైజేషన్ ప్రక్రియ ద్వారా ఈ నెల 13న జరిగే ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి మొత్తం 1,640 పోలింగ్ కేంద్రాలకు కేటాయింపు చేశామన్నారు. పీవో, ఏపీవో, ఓపీవో, మైక్రో అబ్జర్వర్లు ఇతర సిబ్బందికి 12న ఆయా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ సామాగ్రితో పాటు ఏ పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తించాలో తెలియజేయడం జరిగుతుందన్నారు. పోలింగ్ సిబ్బంది అంతా ఆదివారం నిర్ణయించిన సమయానికి ఆయా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలన్నారు.

ఎవరైనా ఎన్నికల విధులకు గైర్హాజరు అయినట్లయితే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తగు చర్యలు తిసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పోలింగ్ ప్రక్రియ జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లాలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు 13వ తేదీన తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో సీపీవో పీ త్రీనాథ్, ఎన్ఐసీ ఐటీ డైరెక్టర్ సీహెచ్ సుబ్బారావు, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కు రామ్‌చరణ్ మద్దతు

విశాలాంధ్ర - కాకినాడ/పిఠాపురం : పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కు ప్రముఖ హీరో చిరంజీవి తనయుడు రామ్ చరణ్ మద్దతు ప్రకటించారు. పిఠాపురంలో శనివారం పర్యటించిన రామ్ చరణ్‌కు అపూర్వసాగతం పలికారు అభిమానులు. పిఠాపురం మరోసారి జన ప్రభంజనంగా మారింది. బాబాయ్ పవన్‌కు రామ్ చరణ్ సంపూర్ణ మద్దతు ప్రకటించి పిఠాపురంలో పవన్‌ను అత్యధిక మెజారిటీ గెలిపిం చాలని రామ్ చరణ్ పిలుపునిచ్చారు. రామ్ చరణ్‌తో పాటు చిరంజీవి భార్య సురేఖ, అల్లు అరవింద్ కూడా పవన్‌ను కలిశారు. వారిని ఆత్మీయంగా పవన్ కళ్యాణ్ పలకరించారు. రాజమండ్రి ఎయిర్ పోర్టుకు ప్రత్యేక విమానంలో చేరుకున్న రామ్ చరణ్ రోడ్డు మార్గంలో పిఠాపురం చేరుకుని ముందుగా పాదగయ క్షేత్రంలో కుక్కుటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం చేబ్రోలులో బసచేసిన పవన్‌కళ్యాణ్ నివాసానికి రామ్‌చరణ్ వెళ్లారు.

రామ్ చరణ్‌కు దారిపొడవునా మెగా అభిమానులు స్వాగతం పలికారు. చేబ్రోలులోని పవన్ నివాసానికి భారీ సంఖ్యలో అభిమానులు, జనసైనికులు చేరుకున్నారు. బాబాయ్ అబ్బాయ్‌లు కాసేపు మాట్లాడుకున్నారు. అనంతరం పవన్ కాకినాడ సభకు బయలుదేరి వెళ్లారు.